మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
సోమవారం - 8 - జూన్ - 2026 : పేజీలు 8

## నా తండ్రి జ్ఞాపకాలను, అయన ఇచ్చిన ధైర్యాన్ని ఎప్పటికీ మరువలేను



- ధర్మవరపు కొండన్న జయంతి సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత
- వెంకటాపురంలో ఘనంగా జయంతి కార్యక్రమం, సేవా కార్యక్రమాలు
- ఎమ్మెల్యే సునీతను కలిసిన నూతన తహసీల్దార్లు

**అనంతపురం, జూన్ 7 మనంన్యూస్ :** నా తండ్రి ధర్మవరపు కొండన్న జ్ఞాపకాలను, ఇచ్చిన ధైర్యాన్ని ఎప్పటికీ మరువలేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో ధర్మవరపు కొండన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కొండన్న ఘాట్

మిగతా 2లో

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

➲ రూ.2,00,116 విరాళం అందజేసిన మంత్రి సవితమ్మ



**పెనుకొండ జూన్ 7 మనంన్యూస్ :** హనుమాన్ జయంతి సందర్భంగా పెనుకొండలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెనుకొండనియోజకవర్గ శాసన సభ్యులు, రాష్ట్ర చేనేత బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ



మిగతా 8లో

# విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేద్దాం



✦ ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థిని అభినందిద్దాం ✦ అనంతపురం ఎంపిఅంబిక

**అనంతపురం జూన్ 7 మనం న్యూస్ :** మహర్షి వాల్మీకి ప్రతిభా పురస్కారాలు ప్రదానోత్సవ కార్యక్రమం 2026 మే 23న అంగరంగ వైభవంగా విజయవంతంగా జరిగిన సందర్భంగా, విజయోత్సవాలను పంచుకోవడానికి వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బుక్కరాయసముద్రం దగ్గర గల వాల్మీకి కళ్యాణ మండపం నందు విజయోత్సవ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన వాల్మీకి విద్యార్థినీ,విద్యార్థులకు ప్రతి సంవత్సరం వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రతిభా పురస్కారాలు అంద జేయడం, ఎంతో సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో మరింత ఆత్మస్థైర్యాన్ని నింపిన వారవుతామని ఇలాంటి కార్యక్రమాలు చేసినందుకువాల్మీకిసంక్షేమ సంఘాన్ని అభినందిస్తున్నట్లువారుతెలిపారు. వాల్మీకి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. సి.అక్కులప్ప మాట్లా డుతూ వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కనీవిని ఎరుగని రీతిలో మహర్షి వాల్మీకి ప్రతిభా పురస్కారాలు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని 600 మంది విద్యా ర్థులకు వాల్మీకి ప్రతిభా పురస్కారం పంపిణీ చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి సహ కరించినప్రతి వాల్మీకి బోయ సోదరీ సోదరిమణు లకు కృతజ్ఞతాభి వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రధానకార్యదర్శి చైతన్య కుమార్, పవన్ కుమార్, భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు .





## ఘనంగా లేపాక్షిలో ప్రారంభమైన యోగాంధ్ర కార్యక్రమం





మిగతా 2లో

### పాల్గొన్న మంత్రులు, అధికారులు

**లేపాక్షి జూన్ 07 మనంన్యూస్:** ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, సవితమ్మ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక యోగా కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మంత్రులతో పాటు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్మౌర్యభరత్‌వాజ్ , హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

## రైతుల కష్టార్జితాన్ని కాపాడిన పోలీసులు...

### కృతజ్ఞతలు తెలిపిన రైతులు



**బొమ్మనహాల్ జూన్ 7 మనంన్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, డిఎస్పీ(కళ్యాణదుర్గం ), రాయదుర్గం రూరల్ సిఐ వేంకటరమణ నేతృత్వంలో బొమ్మనహాల్ ఎస్సై నభి రసూల్ తన సిబ్బంది తో కలిసి క్షేత్ర స్థాయిలో దాడులు నిర్వహించి 2 రోజుల్లో కేసును చెధించి రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని దొంగలించిన ముఠాను అరెస్టు చేసినట్టు రూరల్ సిఐ వెంకటరమణ, ఎస్సై నభి రసూల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణం లోని రూరల్ స్టేషన్ నందు విలేకరుల సమావేశం నిర్వ హించారు. అనంతరం వారు మాట్లాడుతూ బొమ్మనహాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం. 47/2026, ఖ/o 303(2) బి ఎన్ ఎస్ కేసులో బొమ్మనహాల్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కేసును ఛేదించి నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ఫిర్యాదుదారుడు వివరాలు ఇలా బలిజ హనుమంతరాయ, వయస్సు 43 సంవత్సరాలు, ఉంతకల్లు గ్రామం, బొమ్మనహాల్ మండలం నివాసి అతని వ్యవసాయ పొలంలో నిల్వ ఉంచిన సుమారు 05 క్వింటాళ్ల పత్తిని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించగా, దాని విలువ సుమారు రూ.50,000/- ఉండగా, అతని ఫిర్యాదు మేరకు బొమ్మనహాల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగినది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా 06 జూన్ 2026 సాయంత్రం 04.00 గంటలకు నేమకల్లు క్రాస్ వద్ద రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ మరియు బొమ్మనహాల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బి. నబీ రసూల్ ఆధ్వర్యంలో పోలీసులు నలుగురు ముద్దాయిలను అదుపులోకి తీసుకొని విచారించగా, వారు నేరాన్ని అంగీకరించినట్టు తెలిపారు. అరెస్టు చేయబడిన ముద్దాయిల వివరాలు ఇలా కురుబ వన్నూరుస్వామి, వయస్సు 21 సంవత్సరాలు, తండ్రి కురుబ డొనప్ప, ఉంతకల్లు గ్రామం. బలిజ నవీన్ కుమార్, వయస్సు 19 సంవత్సరాలు, తండ్రి బలిజ కృష్ణమూర్తి,

మిగతా 8లో

## నా తండ్రి జ్ఞాపకాలను, అయన ఇచ్చిన ధైర్యాన్ని ఎప్పటికీ మరువలేను

వద్ద కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ అందజేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించి.. ఇన్ఫిన్స్ చారిటబుల్ ఫౌండేషన్ వారి సహకారంతో వెంకటాపురం గ్రామానికి చెందిన 40మంది మహిళలకు 6లక్షల రూపాయలు విలువైన కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తన తండ్రికి సంబంధించిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. జీవితంలో ఎన్నో సందర్భాల్లో తనకు అండగా నిలిచారని... మరి ముఖ్యంగా పరిటాల రవి మరణం సమయంలో ఆయన ఇచ్చిన ధైర్యం ఎప్పటికీమరువలేనన్నారు.ఆయనభౌతికంగా లేకపోయినా ఎప్పటికీ జ్ఞాపకాల రూపంలో మాతోనే ఉంటారని ఎమ్మెల్యే సునీత అన్నారు.రెవెన్యూ సమస్యలకు వేగవంతంగా పరిష్కారం చూపండి...రెవెన్యూ సమస్యలకు వేగవంతంగా పరిష్కారం చూపాలని.. నూతన తహసీల్దార్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురం తహసిల్దర్ గా నియ మింపబడిన ఉదయ్ భాస్కర్, కనగానపల్లి తహసిల్దార్ గా నియమింపబడిన మనోజ్ కుమార్ ఎమ్మెల్యే సునీతతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వెంకటాపురంలోని నివాసంలో ఆమెను వారు కలిశారు. అనంతపురం రూరల్, కనగానపల్లి మండలాల్లో నెలకొన్న సమస్యల గురించి చర్చించారు. ముఖ్యంగా రెవెన్యూ పరంగా వస్తున్న సమస్యల విషయంలో వేగంగా స్పందించాలని సూచించారు. ప్రజా సమస్యల పట్ల బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.



## గురుకుల విద్యార్థులకు సన్మాన సభ



**అనంతపురం జూన్ 07,మనంన్యూస్:** : స్వేరోస్ నెట్ వర్క్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు కు సన్మాన సభ తీరుమలయ్య ఆధ్వర్యం లో విజయవంతం సభ నిర్వహించడం జరిగింది. అనంతపురం అంబేద్కర్ భవన్ లో,కులమతాల కతీతంగా,స్వేరోస్ నెట్ వర్క్ తిరుమలయ్య ఆధ్వర్యంలో,ఉమ్మడి జిల్లా ప్రభుత్వ గురుకుల పాఠశాలలుటాపర్స్ ,ఫలితాలు సాధించిన వారికి సన్మాన కార్యక్రమాలు జరిగాయి ,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు సుమారు ఆరు వందల మందిహాజరయ్యారు,అక్కడే అందరికీ భోజన ఏర్పాట్లు జరిగాయి.చాలా ఘనంగా నిర్వహించారు.పాల్గొన్నవారు.రామచంద్రజిల్లామాజీఅధ్యక్షుడు, పెన్నయ్య జిల్లా మాజీ కార్యదర్శి, జగదీష్ మాజీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, నాగభూషణం జిల్లామాజీఉపాధ్యక్షుడు,రవిఊరవకొండనియోజకవర్గ అధ్యక్షుడు.పాల్గొన్నారు.



# బెస్త సోదరుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

- అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంది
- బెస్త సోదరుల కమ్యూనిటీ హాల్ కోసం 80 లక్షల రూపాయలు మంజూరు.. ఎంపిఅంబిక







**అనంతపురం జూన్ 7 మనంన్యూస్ :** బెస్త సోదరుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక విప్లవాత్మక మార్పులు తెచ్చిందని, వారి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పట్టుదలతో కృషి చేస్తున్నాడని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నాడు.అనంతపురం ఆదర్శనగర్‌లో జిల్లా బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా బెస్త సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ, మంత్రిసవిత, రాయదుర్గం



ఎమ్మెల్యేకాల్వశ్రీనివాసులు,స్థానికఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,గుంతకల్లుఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు పూల నాగ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీతోప్రమాణంచేయించి బాధ్యతలు చేపట్టారు. జిల్లా అధ్యక్షులుగా చాపల హరి, ప్రధాన కార్య దర్శిగా భాస్కర్ లు మిగతా కమిటీ సభ్యులందరూ ప్రమాణంచేశారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం బెస్త సోదరుల సంక్షేమం కోసం అనేక విప్లవాత్మకకార్యక్రమాలను అమలు చేస్తోందని,ప్రతి బెస్తకుటుంబానికివృత్తిలేని మాసంలో రూ. 20,000 ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు, మత్స్య కారులు మోటార్ పడవలు నడిపేందుకు డీజిల్‌పై లీటరుకు రూ. 9 సబ్సిడీ అందిస్తోందని, మత్స్యకార కుటుంబంలో ఎవరైనా దురదృష్టవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తూ అండగా నిలుస్తోందని, అలాగే మత్స్యకారులకు అవసరమైన వలలు, మోటార్ పడవలు తదితర సామగ్రిని సబ్సిడీపై అందజేస్తూ వారి జీవనోపాధిని బలోపేతం చేస్తోందని తెలియజేశాడు.అదేవిధంగా, అనంతపురం జిల్లా బెస్త సంఘం సామాజిక, సేవా కార్యక్రమాలనిర్వహణకోసంరూ. 80లక్షల వ్యయం తో కమ్యూనిటీ భవనం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించాడు.అలాగేస్థానిక శాసనసభ్యుడు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 35 లక్షలు మంజూరు చేయడంఅభినందనీయమని పేర్కొన్నాడు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చాపల హరి, భాస్కర్ తోపాటునూతనకార్యవర్గసభ్యులందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, బెస్త సమాజ అభ్యున్నతికి వారు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నానని తెలియజేశాడు. ఈకార్యక్రమంలో శ్రీధర్ చౌదరి , బెస్త రాష్ట్ర అధ్యక్షులు గంగాధర్ , ఆప్కాస్ డైరెక్టర్ రాంబాబు, గౌరవ అధ్యక్షులు గువ్వల గంగాధర్, బొమ్మన శ్రీధర్ , బెస్త కో-డైరెక్టర్ పవన్ , కో-డైరెక్టర్ గిరిధర్ , నాగరాజు, అంచల రామాంజనేయులు, బెస్త నాగరాజు , చెరుకు శ్రీనివాసులు,గౌరవ అధ్యక్షులు బాలసుబ్రహ్మణ్యం, బెస్త సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసీపీ నిరసనలు

– అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్



**అమరాపురం,జూన్ 07,మనంన్యూస్:** కూటమి ప్రభుత్వ హయాంలో జాపుగుతున్న అభివృద్ధి,సంక్షేమం చూసి ఓర్వలేకనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనవసరమైన నిరసన కార్యక్రమాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్.గణేష్ తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు.ఆదివారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం (టీడీపీ–జనసేన–బీజేపీ)పార్టీలు కలసి అద్భుతమైన సంక్షేమ పథకాలను, సంస్కరణలను అమలు చేస్తోందన్నారు. దీనిని చూసి ఓర్వలేకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కపట నిరసనలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, సంక్షేమ పథకాలను ఆయన స్పష్టంగా వివరించారు. సంక్షేమ పథకాల పునరుద్ధరణ పెంపు... అన్నా క్యాంటీన్లను గత ప్రభుత్వం రాజకీయ కక్షతో రద్దు చేసిన అన్నా క్యాంటీన్లను చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే పునరుద్ధరించడం జరిగిందన్నారు. నేడు పేదలకు కేవలం రూ. 5 లకే మూడు పూట్ల నాణ్యమైన భోజనం అందిస్తున్న విషయం తెల్సిందేనన్నారు. పెన్షన్ల శాతం పెంచుతూ సామాజిక భద్రతలో భాగంగా అవ్వతాతలు, వితంతువులకు వస్తున్నా పెన్షన్‌ను రూ 4వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు, మంచానికే పరిమితమైన రోగులకు రూ15 వేలకు పెంచి ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందన్నారు.తల్లికి వందనం పథకం ద్వారా చదువును ప్రోత్సహించేందుకు ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికీ కూడా ఒక్కొక్కరికి రూ. 15వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తున్న విషయంతెల్సిందేనన్నారు.అదేవిదంగా మహిళలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ఏడాదికి 3 వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు అయన తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో సరైన నోటిఫికేషన్లు లేక నిరాశలో ఉన్న నిరుద్యోగుల కోసం, కూటమి ప్రభుత్వం రాగానే మెగా డిఎస్సీ ద్వారా రికార్డు స్థాయిలో 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగుల కల సాకారం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు.మడకశిర నియో జకవర్గ సమగ్రాభివృద్ధికి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అవినీతి రహిత, పారదర్శక పాలన అందిస్తున్నారన్నారు. మడకశిరనురాష్ట్రంలోనే ఒక ఆదర్శనియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గత ఐదేళ్ల పాలనలో ప్రజలను అన్ని విధాలా మోసం చేసిన వైస్సార్ పార్టీ, ఇప్పుడుకూటమిప్రభుత్వంఅందిస్తున్న సుపరిపాలనపై 'రెండేళ్ల వెన్నుపోటు' అంటూ నిరసనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు ఇలాంటి కపట నాటకాలు ఆపి, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల్సిందిగా సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్ హితవు పలికారు.

## ఘనంగా లేపాక్షిలో ప్రారంభమైన యోగాంధ్ర కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి...

వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, అలాగే పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు వేశారు.ఆరోగ్యమే మహాభాగ్యం: మంత్రులు ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని జయించడానికి, శారీరక, మానసిక ఉల్లాసానికి యోగా ఒక అద్భుతమైన సాధనమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.హాజరైన అధికారులు, ప్రముఖులుకార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్లు మౌర్య భారత్ వాజ్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా యోగా ప్రాముఖ్యతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏ వీరయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని, నియోజకవర్గ ప్రజలకు యోగా సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, యోగా ప్రేమికులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేడు చిలమత్తూరులో ప్రత్యేక గ్రీవెన్స్

**చిలమత్తూరు, జూన్ 07, మనంన్యూస్** : మండల కేంద్రం చిలమత్తూరులో నేడు ప్రజా సమస్యలపై ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ సదస్సు ఏర్పాటు చేసినట్లు టీడీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసనట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్రబాబు, వీరయ్య ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# తెలుగుదేశం పార్టీ విజయానికి యువతే వెన్నెముక




తెలుగు యువత విస్తృతస్థాయి సమావేశంలో వక్తలు మనోభావాలు

**హిందూపురం జూన్ 7 మనంన్యూస్ :** హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగు యువత శక్తిని మరింత బలోపేతం చేస్తూ పార్టీ విజయానికి యువతే వెన్నెముక అనే సంకల్పంతో హిందూపురం టౌన్ – రూరల్ తెలుగు యువత కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. యువత ఐక్యత, క్రమశిక్షణ, సేవాభావంతో పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేద్దామని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలోహిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు డాక్టర్ సురేంద్ర ,బాలాజీ, సీనియర్ నాయకులు నాగరాజు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ జెవి అనిల్ కుమార్ , పట్టణ అధ్యక్షులు వెంకటేష్ , అంజినప్ప,తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు మారుతి ప్రసాద్,మార్కెట్‌యార్డ్‌చైర్మన్ అశ్వర్థ రెడ్డి, మండల కన్వీనర్లు హెచ్‌ఎం రాము, అభిలాష్, శ్రీనివాసులు, షఫీ,సింగిల్‌విండోశంకర్ ,లీగల్ సెల్ శివకుమార్ ,తెలుగుదేశం పార్టీ,భార్గవ్,రామకృష్ణ, అమీన్, పవన్, ప్రవీణ్,వినయ్, సాయి, నయాజ్ డైమండ్ బాబా మధు, నితిన్,దినేష్ మరియు హిందూపూర్ అసెంబ్లీతెలుగుయువతఅధ్యక్షుడుయన్ మంజునాథ్ మరియు రెండు మండలాల తెలుగు యువత ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జే వి రమణ..

**సోమందేపల్లి టౌన్ జూన్ 7 మనంన్యూస్ :** చేనేత కార్మిక వ్యవస్థ రోజురోజుకు క్షీణించిపోతుందని ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం చేనేతలను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘ జిల్లా కన్వీనర్ జెవీ రమణ పేర్కొన్నారు. స్థానిక మండల కేంద్రంలోని పాత హైస్కూల్ ఆవరణంలో ఆదివారం మండల కన్వీనర్ జింక నాగరాజు అధ్యక్షతన, సిపిఎం మండలకార్యదర్శి మాబు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి చేనేతకార్మికులకుసంవత్సరానికి 25వేల రూపాయలు, ఉచిత కరెంటు, 50 సంవత్సరాలు నిండిన ప్రతి చేనేత కార్మికులకు పింఛన్ సౌకర్యం, ఇల్లు లేనికార్మికులకు స్థలం కేటాయించి ఇంటి నిర్మాణం ప్రభుత్వ నిధులతో నిర్మించాలని, ఉచిత విద్యుత్తు చేనేతఅనుబంధకార్మికులకు కూడా వర్తింపచేయాలని తెలిపారు. ఈనెల 22వ తేదీన కలెక్టరేట్ల వద్ద జరిగే మహా ధర్నాకు ప్రతి చేనేత కార్మికుడు హాజరై ధర్నాను విజయవంతం చేయాలని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో బెస్త కిష్టప్ప, గోవిందప్ప, అమానుల్లా,బాబు, వెం కటేష్, ఆంజనేయులు, ఆదినారాయణ,నాగభూషణ,లక్ష్మీనరసింహులు, బాలచంద్ర, తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# కలుషిత నీరు తాగి 50 గొర్రెల మృతి

- లబోదిబోమంటున్న దివ్యాంగ గొర్రెల కాపరి పూజారి కిష్టప్ప
- ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకోలు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన టీడీపీ నాయకులు
- అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా

**కళ్యాణదుర్గం జూన్ 07 మనం న్యూస్ :** మండల పరిధిలోని మల్లికార్జునపల్లి గ్రామంలో ఆదివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. కలుషితమైన లేదా మందు కలిసిన నీటిని తాగిన కారణంగా సుమారు 50 గొర్రెలు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి భర్త గోళ్ళ రమేష్, మండల అధ్యక్షుడు గోళ్ళ వెంకటేశు, పార్టీ సీనియర్ నాయకుడు పాపంపల్లి రామాంజనేయులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి అధైర్యపడవద్దని, పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బాధితుడు పూజారి కిష్టప్ప దివ్యాంగుడు. జీవనోపాధి కోసం గొర్రెల పెంపకాన్నినమ్ముకొని జీవిస్తున్నాడు. తన కుటుంబ బాధ్యతలతో పాటు అన్న పిల్లల యోగక్షేమాలను



కూడా చూసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఆదివారం రోజువారీ దినచర్యలో భాగంగా గొర్రెలను మేత కోసం సమీప అటవీ ప్రాంతానికి తీసుకెళ్లగా, అక్కడ ఉన్న నీటిని తాగిన అనంతరం ఒక్కసారిగా గొర్రెలు అస్వస్థతకు గురై వరుసగా మృతి చెందాయి. క్షణాల్లోనే సుమారు 50 గొర్రెలు చనిపోవడంతో బాధితుడు తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఈ ఘటనతో తనకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని, కుటుంబ పోషణకు ఆధారమైన గొర్రెలను కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నానని కిష్టప్ప కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ ఘటనపై ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, పశుసంవర్ధక శాఖ మరియు రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టాలని బాధితుడు కోరుతున్నాడు. గొర్రెలమరణానికిగలఅసలుకారణాలను నిర్ధారించి, తనకు తగిన నష్టపరి హారం అందించాలని విజ్ఞప్తి చేశాడు. గ్రామస్తులు కూడా ఈ ఘటనపై అధికారులుతక్షణమేస్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని, పశుసంవర్ధక శాఖ ద్వారా సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటన గ్రామంలో విషాద ఛాయలు అలుముకునేలా చేసింది.

## గోరంట్లలో గ్రామ పంచాయతీ కార్మికుల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

– హక్కుల సాధనకు సంఘటిత పోరాటమే మార్గం..కార్మిక సంక్షేమం కోసం నిరంతర ఉద్యమం కొనసాగిస్తాం

**గోరంట్ల, జూన్ 7 మనంన్యూస్ :** గోరంట్ల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో ఆదివారం గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెద్దబల్లి బాబా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిరింగి ప్రవీణ్ కుమార్, సీఐటీయూ మండల కన్వీనర్ కమల్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. కార్మికుల హక్కుల సాధన, సంక్షేమం కోసం సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా చిన్న జయమ్మ,



కార్యదర్శిగా కె. రాము, ఉపాధ్యక్షుడిగా అంజనప్ప, సహాయ కార్యదర్శులుగా డ్రైవర్ రామాంజి, పెద్ద జయమ్మ, లక్ష్మీదేవి ఎన్నికయ్యారు. అలాగే 20 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు

## కమ్మూరు,అరవకూరు గ్రామ రైతులకు గ్రౌండ్ వాలిడేషన్ భూ విస్తీర్ణాల పరిశీలన నోటీసు

రీ సర్వే డీటి. ప్రసాద్



**కూడేరు జూన్ 7 మనంన్యూస్ :** కమ్మూరు గ్రామ రైతులందరికీ నమస్కారములు. మన గ్రామంలో సోమవారం నుండి భూములగ్రౌండ్ వాలిడేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. గ్రౌండ్ వాలిడేషన్ అంటే ఏమిటి? ఇప్పటివరకు రైతులు చూపించిన సాగు వివరాలు,పొలంగట్లఆధారంగాతీసుకున్న పాయింట్లను బట్టి మీ భూమి యొక్క ఖచ్చితమైన విస్తీర్ణాన్ని(ఏరియా) ఈ సందర్భంగా రైతులకు తెలియజేయడం జరుగుతుంది. సర్వే నెంబర్ల వివరాలు & సమయం:సర్వే నెంబర్లు: 201 నుండి 250 వరకుతేదీసమయం:(సోమవారం)ఉదయం10:00 గంటలకువేదిక: కమ్మూరు స్వర్ణ గ్రామ సచివాలయంముఖ్య గమనిక:ఈ సర్వే నెంబర్లలో అరవకూరు గ్రామానికి సంబంధించిన రైతులు ఎక్కువగా ఉన్నారు. కావున సమాచారం అందుకున్న రైతులందరూ తప్పనిసరిగా సచివాలయం వద్దకు చేరుకుని, మీ భూ విస్తీర్ణాల వివరాలను తెలుసుకోవాలి. ఈ గ్రౌండ్ వాలిడేషన్ ప్రక్రియలో పాల్గొని సర్వే విజయవంతం కావడానికి అందరూ సహకరించవలసిందిగా ,గ్రామ పరిపాలనా యంత్రాంగం / సచివాలయ సిబ్బంది,కోరారు.

## హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి విశేష ప్రత్యేక పూజలు

– దేవస్థానం ప్రధాన అర్చకులు సిద్దలింగేశ్వర స్వామి

**అమరాపురం,జూన్ 07,మనంన్యూస్:** అతి పురాతనమైన,నొళశీబరాజులు పాలించిన,ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి అధిక జేష్ఠ మాసం సందర్భంగా ఆదివారం విశేష ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం ప్రధాన అర్చకులు సిద్దలింగేశ్వర స్వామి తెలిపారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు,పంచామృతభిషేకం జరిపి,వివిధ పూలమాలలు,పూలతో ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతినిచ్చి,భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంతవాసులే కాక,ఉమ్మడి అనంతపురము జిల్లా,కర్ణాటకలోని వివిధ ప్రాంతాలకు చెందినభక్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అమరాపురం రెగ్యులర్ తహసీల్దార్‌గా హనుమంతు

– ఘనంగా సన్మానించిన కార్యాలయం సిబ్బంది



**అమరాపురం,జూన్ 07,మనంన్యూస్:** అమరాపురం రెగ్యులర్ నూతన తహసీల్దార్‌గా హనుమంతు ఆదివారం తన పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్బంగా నూతన తహసీల్దార్ కు స్థానిక మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్,మండల సర్వేయర్ పుట్టారాజులతో పాటు మండలంలోని విఆర్‌ఓలు,విఆర్‌ఎలు కార్యాలసిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఒక్కొక్కరే పరిచయం చేసుకున్న తర్వాత వారు నూతన తహసీల్దార్ హనుమంతుకు శాలువా కప్పి,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. పరిగిలో డెప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనకు తహసీల్దార్‌గా పదోన్నతి రావడంతోఅమరాపురం రెగ్యులర్ తహసీల్దార్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆదివారం సెలవు రోజు అయి నప్పటికీ కూడా మంచి శుభ ముహూర్తం ఉన్నశీదున అయన తన పదవి బాధ్యతలను చేపట్టారు. నేడు సోమవారం జరిగే ప్రజాసమస్యల పరిస్కార వేదికకార్యక్రమంలో భాగంగాఅమరాపురంరెగ్యులర్‌తహసీల్దార్‌గా హనుమంతు తొలి సంతకం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓలు అమ్మాజమ్మ ,రవి కుమార్, మహేంద్ర,రవి,శివన్న తదితరులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీ గోవర్ధన్ రెడ్డి జిబి శివకుమార్‌లకు ఘన సన్మానం

– వైసీపీలో నూతనంగా ఎంపికైన బాబు నరసింహులు



**మడకశిర,జూన్ 07,మనంన్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మడకశిర పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ఎస్.బాబు,జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహులు కలసి వైసిపి ఇసిఎస్ సభ్యుడు వైసి గోవర్ధన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్ లను వారు మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి మరింత బలోపేతానికి కొత్తగా ఎంపికైన ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పాటు పడాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో గౌడనహళ్లి మాజీ సర్పంచ్ హనుమంతరాయప్ప,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి తిప్పేస్వామి, జిల్లా యువ జన విభాగ కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రంగనాథ్, పట్టణ వైస్ ప్రెసిడెంట్ గోపి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధను, పట్టణ పబ్లిక్ సిటీ వింగ్ రఘునందన్, పట్టణ క్రిస్టియన్ మైనార్టీ వింగ్ చిరం జీవి,పట్టణ వైఎస్ఆర్ సర్కిల్ నరసింహప్ప, పట్టణ మైనార్టీ మైనార్టీ అధ్యక్షుడు హబీబ్,3వ వార్డ్ పట్టణ యూత్ కార్యదర్శి చంద్రమౌళి , బుళ్లసముద్రం రైతు కార్యాదర్శి రామకృష్ణ, పంచాయతీ ఉపాధ్యక్షుడు ఓబులేష్, యూత్ ప్రెసిడెంట్ శివ కుమార్, గౌడనహళ్లి పంచాయతీ అధ్యక్షుడు కిషోర్, నాయకులు తిమ్మ రాయప్ప, చిన్నప్ప,రామాంజి,నరసింహాప్ప,తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ వ్యాప్తంగా స్నేహితుల కొరత

- భారీ స్థాయికి పడిపోయిన స్నేహితుల సంఖ్య
- పెంచుకోండి హాయిగా ఉల్లాసంగా జీవించండి



**మడకశిర,జూన్ 07,మనంన్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం స్నేహితుల కొరత ఏర్పడటం విశేషం.పాటకులకోసం "మనం" ప్రత్యేక కథనం.ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు స్నేహితుల కొరత ఏర్పడింది. 1960 ప్రాంతంలో ఒక్కక్కరికి 100 మంది స్నేహితులు ఉండేవారట. 1990 లలో ఒక్కొక్కరికి 50 మంది స్నేహితులు ఉండేవారు.2020 నాటికి 10 మంది ఉన్నారు. ఇప్పుడు ఒక్కరు ఉండటం కూడా గగనమే. దేశంలో 12% జనాభాకు స్నేహితులు లేరని ఒక సర్వేలో తేలింది.స్నేహితులతో ముఖాముఖి గడిపే సమయం గతంలో 1 గంట ఉంటే ప్రస్తుతం 35 నిమిషాలకి పడిపోయింది.మంచి స్నేహితులు లైఫ్ ఇన్సూరెన్స్ లాంటి వారు. స్నేహితులు లేనివారు రోజుకు 20 సిగరెట్లు తాగినంత స్ట్రెస్ అనుభవిస్తారట. మంచి స్నేహితులు ఉన్నవారిలో బ్లడ్ ప్రెషర్, గుండె వ్యాధులు తక్కువని పరిశోధనలు తెలుపుతున్నాయి.స్నేహితులు తోడుగా ఉన్నవారు ఆహ్లాదంగా ఉంటారు, వ్యాయామం, క్రీడలు,ఇతరకార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. వారి సాంగత్యంలో మన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.కానీ స్నేహితులు ఊరికినే ఏర్పడరు. స్నేహానికి సమయం పెద్ద ఇన్వెస్ట్మెంట్ . కనీస పరిచయం ఏర్పడాలంటే 40 గంటలు కలసి గడపాలి, ఒక మాదిరి స్నేహం ఏర్పడాలంటే ఇంకో 90 గంటలు, గట్టి స్నేహం ఏర్పడాలంటే ఇంకో 40 గంటలు కావాలట.మన దగ్గర ఇంత సమయం ఉందా ఇప్పుడు. ఒకసారి మంచి స్నేహం ఏర్పడ్డాక దానిని నిలుపుకోవాలంటే రోజూ కొంత సమయం కేటాయించాలి.ఇక మనం పని చేసే ప్రాంతంలో మనంస్నేహంఅనుకునేది చాలా వరకు ఉపరితలముచ్చటే.ఇకఫేస్ బుక్ వాట్సాప్ స్నేహాలు చొప్పదండూముచ్చటే.బార్ & రెస్టారెంట్ స్నేహాలు





మత్తు ఉన్నంత వరకేమొత్తం మీద స్నేహానుబంధాలు తగ్గిపోతున్నాయి.ఇందుకు అనేక కారణాలు ఉన్నప్పటికీ, సమయం లేదు మిత్రమా!అనేదే అతి పెద్ద కారణం.సమయాన్ని కేటాయించండి. మంచి స్నేహాలనుపెంపొందించుకొండి.కనీసంఉన్న స్నేహాలను నిలుపుకొండి ప్రశాంతంగా జీవివిం చండి.



**సమాచార సేకరణ:**
**కె.సిద్దేశ్ కుమార్**
**సీనియర్ జర్నలిస్ట్,**
**తమ్మదేపల్లి**
**అమరాపురం మండలం.**

# అభివృద్ధి పథంలో పెనుగొండ...

– చిరునామాగా రహదారుల అభివృద్ధి – మంత్రి సవితమ్మ



**సోమందేపల్లి టౌన్ జూన్ 7 మనం న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం ప్రగతి పథంలో నిలిపి అభివృద్ధికి చిరునామాగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోళి శాఖ మాత్యులు సవితమ్మ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల అవసరా లకు అనుగుణంగా రహదారుల నిర్మాణ పనులు చేపడుతున్నా మన్నారు. పెనుకొండ నియోజ కవర్గంలోని సోమందేపల్లి మండలం పాపిరెడ్డిపల్లి నుంచి తుంగోడు క్రాస్ వరకు రూ.2.80 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను మంత్రి సవిత ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ఆర్థిక, సామాజిక పురోగతికి రహదారుల అభివృద్ధి కీలకమని అన్నారు. రైతులు, విద్యార్థులు, వ్యాపారులు సులభంగా రాకపోకలు సాగించేలా మెరుగైన రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలి పారు.పనులు నాణ్యతాప్రమాణాలకు అనుగుణంగా జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశిం చారు.ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా కనిపిస్తున్నప్పటికీ, వాటిని గుర్తించ కుండా విమర్శలు చేయడం ప్రతిపక్ష నాయకుల వైఖరికి నిదర్శనమన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, రాజకీయ విమర్శల కంటే అభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.పెనుకొండ నియోజ కవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజ నేయులు, హిందూపురం పార్లమెంటు టిడిపి కార్యవర్గ సభ్యులు నీరుగంటి చంద్రశేఖర్, మండల కన్వీనర్ నడింపల్లి వెంకటేశులు, చల్లపల్లి మాజీ సర్పంచ్ రామకృష్ణ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమాజంలో నాల్గవ స్తంభం పాత్రికేయులే



- సమాజంలో నా తండ్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డికి రాజకీయపరంగా కంటే గురువుగా ప్రత్యేక స్థానం
- ఒక గురువు కొడుకుగా ఎంతో గర్వపడుతున్నా..
- పాత్రికేయులకు ఎల్లప్పుడూ పల్లె కుటుంబం రుణపడి ఉంటాం..
- పుస్తకమే మనకు మంచి నేస్తం కావాలి
- బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి
- పల్లె ఉమా ట్రస్ట్ సహకారంతో 350 మంది పైచిలుకు పిల్లలకు ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉచిత విద్యా సామగ్రి పంపిణీ
- ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు

**అనంతపురం, జూన్ 7 మనం న్యూస్ :** సమాజానికి మంచి విజ్ఞానాన్ని అందించగలిగే శక్తి కేవలం గురువులకు, పాత్రికేయులకు మాత్రమే ఉందని బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. పల్లె ఉమాట్రస్ట్‌సహకారంతో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన ఉచిత విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమంలో శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడారు. సమాజంలో తన తండ్రి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి రాజకీయ నాయకుడిగా, మాజీ మంత్రి గా కంటే గురువుగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అందుకే ఒక గురువు కుమారుడిగా తాను ఎంతో గర్వపడుతున్నానని ఈ సందర్భంగా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎక్కువగా పని ఒత్తిడిలో తల్లిదండ్రులు పడి స్వంతకుటుంబ సభ్యులతో ఎక్కువ సేపు గడపలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఇంటిలో ఇప్పుడు ఉన్న పిల్లలు మొబైల్ ఫోన్లకు అధికంగా అలవాటు పడటం వల్ల వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నేటి పరిస్థితుల్లో పిల్లలకు పుస్తకాలను మంచి మిత్రులుగా అందించాలని కోరారు. ఈ పోటీ ప్రపంచంలో పుస్తకాలను బాగా చదివి విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని సూచించారు. పల్లె కుటుం బానికి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు రావడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమైందని వారి మేలు ఎన్నటికి మర్చిపోలేమని అన్నారు. పాత్రికేయులకు కోసం పల్లె కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని,భవిష్యత్తులోకూడాజర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా 350 మంది పాత్రికేయుల పిల్లలకు ఉచిత నోటు పుస్తకాలు, విద్యా సామగ్రిని పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం 350 పాత్రికేయ కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు,ఫెడరేషన్‌నాయకులుపలువురు పాత్రికేయులుఅనిల్ కుమార్ రెడ్డి, సంతోష్ రెడ్డి, జగదీశ్, సూర్య,కేశవ్,శ్రీరాములు, రవి, సుధాకర్, ఆనంద్, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధిశ్రీకాంత్‌రెడ్డి, అనంతపురం స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్‌మీడియాకుచెందినపలువురు జర్నలిస్టుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు శ్రీ సత్యసాయి జిల్లా నూతన కార్యవర్గశీ ఎంపిక

– ప్రత్యేక సమావేశంలో పలు అంశాలపై చర్చ



**మడకశిర,జూన్ 07,మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాలమహానాడు శ్రీ సత్య సాయి జిల్లా నూతన కార్యవర్గంను ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు ఎం. నరసింహ మూర్తి తెలిపాడు. మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బీ విశ్రాంతి భవనంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు ఎం ఎన్ మూర్తి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గానికి మేవా సభ్యులు అభినందనలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి కమిటీల ఏర్పాటుపై విస్తృతంగా చర్చించారు. సంస్థను మరింత బలోపేతం చేసే దిశగా కార్యాచరణ రూపొందించారు. జిల్లా స్థాయిలో మాలల ఆత్మీయ ఉరుము కళాకారుల శోభాయాత్రను నిర్వహించేందుకు అనువైన ప్రదేశం ఎంపిక, కార్యక్రమ నిర్వహణకు అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా నాయకత్వం సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. సమావేశంలో రాష్ట్ర నాయకత్వం, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరు చంగయ్య నాయకత్వంలో శ్రీ సత్యసాయి జిల్లా ఏపీ మాల మహానాడు పనిచేయాలని ప్రతి ఒక్కరూ చేతులెత్తి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. జిల్లా అభివృద్ధి, సామాజిక ఐక్యత, మాలల హక్కుల పరిరక్షణ కోసం సమన్వయంతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. మొట్ట మొదటిసారిగా శ్రీ సత్య సాయి జిల్లా ఏపీ మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరైన జిల్లా మేవా అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి,రాష్ట్ర బిజెపి దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి బసవరాజును జిల్లా నూతన కార్యవర్గ సభ్యులుకలిసి శాలువా కప్పి,పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమకుమార్, మేవా జిల్లా అధ్యక్షుడు మన్నల సుధాకర్, జిల్లా మేవా ప్రధాన కార్యదర్శి పి. విద్యాసాగర్, జిల్లా మేవా ఉపాధ్యక్షుడు సి.టి. తిప్పేస్వామి, జిల్లా మేవా ఆర్థిక కార్యదర్శి గంగాధర్, పుల్లికుంట మల్లికార్జున, జిల్లా మాల మహానాడు సలహాదారులు గొడనకుంట శ్రీనివాస్, బ్రాహ్మణపల్లి లక్ష్మీనారాయణ, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ గొల్లపల్లి నాగేంద్ర, అమరాపురం మండల అధ్యక్షుడు వి. నరసింహమూర్తి, రోళ్ల మండల అధ్యక్షుడు ఓబుళప్ప, మడకశిరమండలఅధ్యక్షుడునాగరాజు,జిల్లా మీడియా కోఆర్డినేటర్ పేలుబండ బసవరాజు,టైలర్మంజునాథ్, రిటైర్డ్ కండక్టర్ నరసింహమూర్తి, పి. బ్యాడగేరే భరత్,పిల్లిగొండ్లు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.“జిల్లా స్థాయిలో మాల మహానాడు సంస్థను మరింత బలోపేతం చేస్తూ సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో మాలల అభ్యున్నతికి కృషి చేయాలని సమావేశం పిలుపునిచ్చింది.“



# చెల్లి జ్ఞాపకార్థంగా... క్రీడా కారులకు టీ-షర్ట్స్ పంపిణీ

**కనేకల్, జూన్ 7 మనంన్యూస్:** కెపిఎల్-3 క్రికెట్ టోర్నమెంట్ నందు ఆర్డీటీ తరపున ఆడుతున్న క్రీడాకారులకు (క్రికెటర్లు)తన చెల్లెలు సుష్మిత జ్ఞాపకార్థంగా యువకుడు నితీష్ టీ-షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన చెల్లి జ్ఞాపకార్థం ఆటగాళ్లకు తన వంతుగా క్రీడా కారులకు టీ టీ-షర్ట్స్ అందజేయడం చాలా ఆనందం గా ఉందని, ముఖ్యంగా క్రీడలను ప్రోత్సహించడం ఎనలేని సంతోషాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు.నితీష్ చేసిన ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమాన్ని క్రికెటర్లు అభినందించారు. సుష్మిత జ్ఞాపకాన్ని క్రీడాకారుల మధ్య నిలబెట్టేలా టీ-షర్ట్స్ పంపిణీ చేయడం ప్రశంసనీయం. ఆయన కుటుంబానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని క్రీడాకారులు అన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, యువకులు మరియు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్‌ని ప్రతి ఒక్కరూ సీరియస్‌గా తీసుకోవాలి



- పార్టీ శ్రేణులకు పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సూచన
- రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల నాయకులతో ఎస్ఐఆర్ పై సమావేశం
- ప్రతి ఓటు కీలకమే.. క్షేత్రస్థాయిలో బలంగా పని చేయాలన్న సునీత, శ్రీరామ్

**అనంతపురం, జూన్ 7 మనం న్యూస్ :** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకోవాలని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పార్టీ శ్రేణులకు సూచించారు. రామగిరి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు, కో కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జిలు, బూత్ కన్వీనర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లతోపాటు ఆయా మండలాల ముఖ్య నాయకులంతా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐఆర్ కార్యక్రమం గురించి వారు పార్టీ శ్రేణులకు వివరించారు. ఈ కార్యక్రమం ఈనెల 15వ తేది నుంచి చేపట్టబోతోందని కావున క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రతి20-25 ఏళ్లకోసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ జరుగుతుందని.. 2002 ఓటర్ల జాబితాను పరిగణనలోకి తీసుకుని స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ప్రక్రియను చేస్తున్నారన్నారు. జులై 14వ తేదీలోగా రెండుసార్లు ఓట్ల మ్యాపింగ్ చేస్తారని వివరించారు. ఎస్ఐర్ జరుగుతున్న సమ యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశంచేశారు. జులై15 నుంచిఆగస్టు నెలాఖరు వరకు ఇంటింటి ప్రచారం చేపట్టాల్సి ఉంటుందన్నారు. దీని పట్ల నిర్లక్ష్యంగా ఉంటే మనకు సంబ ంధించిన ఓట్లు పోయే ప్రమాదం ఉందన్నారు. ఓట్ల ఎన్‌రోల్ మెంట్ జరుగుతోందని, ఓట్ల చేరికలపై ప్రజలకు అవగాహన కల్పించడం రాజకీయ పార్టీగా మన ప్రాథమిక బాధ్యత అని తెలిపారు. ఏ ఎన్నికలకైనా ఓటర్ల జాబితా అనేది చాలా కీలకమని అన్నారు. కావున ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కూడా సీరియస్ తీసుకుని పని చేయాలని వారు సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూతుల వారిగా ఓటర్ జాబితాలను నాయకులకు అందజేశారు.

# విద్యార్థి దశ నుండే సామాజిక స్పృహ కలిగి ఉండాలి

– అనంతపురం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గాజుల పద్మజ



**అనంతపురం జూన్ 7 మనంన్యూస్ :** నగరంలోని సూర్య నగర్ రోడ్ లో గల చందన షాపింగ్ యాజమాన్యం నిర్వహించిన డ్రాయింగ్ పోటీల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ , లలిత కళా పరిషత్ సెక్రటరీ గాజుల పద్మజ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఆదిరెడ్డి పరదేశి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చందన షాపింగ్ యాజమాన్యం వారు మాట్లాడుతూ.. విద్యార్థులలో సామాజిక స్పృహ కలిగి ఉండడానికి ఇలాంటి పోటీలలో తమ నైపుణ్యాన్ని చాటుకోవడానికి దోహదపడతాయని, ఈ డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగిందని, జూనియర్స్ విభాగం లో పర్యావరణ పరిరక్షణ, అలాగే సీనియర్స్ విభాగం నందు మై డ్రీమ్ ఇండియా అనే అంశంపై నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులైన బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గాజుల పద్మజ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఆదిరెడ్డి పరదేశి నాయుడు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే సమాజంలో ఉన్న అంశాలపై పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అనేక పోటీలలో పాల్గొనడం వల్ల విద్యతో పాటు విజ్ఞానం కూడా పెరుగుతుందని పోటీలలో గెలుపు ఓటములు సహజమని నేటి ఓటమి భవిష్యత్తు విజయానికి పునాది అని, ఈ సందర్భంగా చందన యాజమాన్యం వ్యాపార దృక్పథంతో కాకుండా సమాజ హితం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాన్స్, ఆర్ట్స్ మాస్టర్ కత్తి విజయ్ కుమార్, అనంతపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ శంకర్ రమేష్, న్యాయవాది రంజిత్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కే. మహేంద్ర, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# జులై 11న నాయీ బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

- సెప్టెంబర్ 12న వివాహ పరిచయ వేదిక
- కరపత్రాలు ఆవిష్కరించిన నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు



**అనంతపురం, జూన్ 7 మనం న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు వెంకటరంగయ్య అధ్యక్షతన ఆదివారం స్థానిక జయమ్మెమ్మ కళ్యాణ మంటపంలోనిర్వహించారు. జయమ్మెమ్మ కళ్యాణ మంటపం వేదికగా జులై 11న పదవ తరగతి ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరిచిన నాయీ బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించాలని, అదేవిధంగా సెప్టెంబర్ 12న వివాహ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించాలని తీర్మానించారు. పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 480 మార్కులకు పైబడి, ప్రైవేట్ పాఠశాలవిద్యార్థులు520మార్కులుపైబడి సాధించిన వారికి, ఇంటర్మీడియట్ లో ప్రభుత్వ కళాశాలవిద్యార్థులు 850 మార్కులు, ప్రైవేట్ కళాశాల విద్యార్థులు 900 మార్కులు పైబడి సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తులను 18-1-406 ఆర్టీసీ శ్రీనివాసులు వేణుగోపాల్ నగర్, పాతూరు అనంతపురం చిరునామా కు పంపించాలని, ఇతర వివరాలకు 944 1 22 2874 సెల్ నంబర్లు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సీవీ సుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షులు వెంకటరంగయ్య, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు బి ఉమా మహేశ్వరి,రాష్ట్రకార్యదర్శివిజయనగరం నాగరాజు, కార్యనిర్వహణ కార్యదర్శి ఆర్టీసీ శ్రీనివాసులు, డి వివేకానంద స్వామి, బీసీ వరదరాజులు, ఎం వెంకటేశులు, కె వెంకటేశులు, కరెంట్ రామాంజ నేయులు, ఎం జయన్న తదితరులు పాల్గొన్నారు.

# అమరాపురం వైసిపి బిసి సెల్ అధ్యక్షుడిగా చంద్రశేఖర్ యాదవ్ నియామకం పట్ల హర్షం

**అమరాపురం,జూన్ 07,మనంన్యూస్:** అమరాపురం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడిగా నాగప్పనహళ్లి చంద్రశేఖర్ యాదవ్ నియామకం పట్ల మండల వైసిపి శ్రేణులు తమ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా బిసి సెల్ అధ్యక్షుడిగా ఎంపికైన చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూమాజీ ముఖ్యమంత్రి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్ రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ ఉషశ్రీ చరణ్, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త ఈరలకప్ప, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంత రాజుల ప్రత్యేక చొరవతో అమరాపురం మండల బిసి సెల్ అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు పై తెలిపిన వారందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేసారు. మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని చంద్రశేఖర్ యాదవ్ తెలిపారు.తనకు ఈ అవకాశం కల్పించేందుకు సహకరించినటువంటి మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన ధన్యవాదాలు తెలియ జేశారు.



## అడిషనల్ ఎస్పీ మహబూబ్ బాషాకు శుభాకాంక్షలు

**– జనసేన నాయకులు కొండిశెట్టి ప్రవీణ్ కుమార్**



**నార్పల జూన్ 7 మనం న్యూస్ :** అనంతపురం దిశా డీఎస్పీగా విధులు నిర్వహిస్తూ, ఇటీవల అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందిన మహబూబ్ బాషాను పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పాముదాయి వెంకటేష్, కాపునాడు రాయలసీమ అధ్యక్షులు పూల పాండురంగయ్య, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొండిశెట్టి ప్రవీణ్ కుమార్, దండు హరీష్, కలిమిశెట్టి భానుప్రకాష్ తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండిశెట్టి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.మహబూబ్ బాషాకు అనంతపురం జిల్లాతో సుదీర్ఘ అనుబంధం ఉందన్నారు. ఆయన తన ఉద్యోగ ప్రయాణంలో ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమవుతూ, స్నేహపూర్వక వాతావరణంలో సమస్యలను పరిష్కరించారని కొనియాడారు. విధి నిర్వహణలో చక్కటి గుర్తింపు తెచ్చుకున్న మహబూబ్ బాషా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**శింగనమల జూన్ 7 మనంన్యూస్ :** 1998 2003 బ్యాచ్ పదవ తరగతి చదువుతున్నవిద్యార్థులు సింగనమల మండల పరిధిలోని తరిమెల జడ్పీ హెచ్ఎస్ స్కూల్లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 1998 2003 బ్యాచ్ విద్యార్థులు గురువులకు ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు చదువుకున్న రోజుల్లో పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ తమ విద్య నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులతో కలిసి శాలవాలతో సన్మానించారు ఒకరికొక రు ఆప్యాయంగా పలకరించుకున్నారు పూర్వ విద్యార్థులు తల్లిదండ్రులేని పిల్లలకు పూర్వ విద్యార్థుల ద్వారా ఆర్థిక సహాయం అందించి చదివిద్దామని విద్యార్థులకు భరోసా కల్పించారు సమ్మేళనం కొచ్చిన విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురువులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాలసముద్రం క్రాస్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**–ఆర్టీసీ బస్సు స్కూటీ ఢీకొని కదిరికి చెందిన నాగేంద్ర మృతి**

**–విధులు ముగించుకొని వస్తుండగా విషాధం**



**గోరంట్ల, జూన్ 7 మనంన్యూస్:** మండలంలోని పాలసముద్రం క్రాస్ సమీపంలోని సామలపల్లి క్రాస్ వద్ద ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్కూటీపై ప్రయాణిస్తున్న యువకుడిని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కదిరి పట్టణానికి చెందిన నాగేంద్ర (23) గత కొంతకాలంగా మండల సరిహద్దు ప్రాంతంలోని కియా అనుబంధ పరిశ్రమలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఆదివారం విధులు ముగించుకుని గోరంట్ల వైపు స్కూటీపై వస్తుండగా పాలసముద్రం క్రాస్ సమీపంలోని సామలపల్లి క్రాస్ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగేంద్ర తీవ్ర గాయాలపాలై సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని తదుపరి చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మండల పోలీసులు తెలిపారు.యువకుడి ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## 9న కుళ్లాయిస్వామి హుండీ ఆదాయం లెక్కింపు

**10న ఆదాయ వనరుల వేలం**

**నార్పల జూన్ 7 మనం న్యూస్:** మండలంలోని ప్రసిద్ధ గూగూడు కుళాయి స్వామి దేవస్థానానికి చెందిన హుండీని ఈనెల తొమ్మిదవ తేదీన లెక్కించడం జరుగుతుందని, 10వ తేదీన అన్నదాన హుండీ లెక్కించడం జరుగుతుందని ఆలయ ఈవో శోభ తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 10వ తేదీన ఆలయానికి చెందిన ప్రోగు చేసిన చక్కెర వేలం తో పాటు సప్లయర్ సామాన్లు బాడుగకు ఇచ్చుకొను హక్కును, రూములు నిర్వహించుకొను హక్కును, కందూరు షెడ్డు నిర్వహణ హక్కు ను వేలం నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈవో తెలిపారు. ఆసక్తి కలవారు ముందస్తు ధరావత్ చెల్లించి ఆదాయ వనరుల వేలంలో పాల్గొనవచ్చునని, మరింత సమగ్ర సమాచారం కోసం ఆలయానికి చెందిన కార్యాలయం నందు సంప్రదించాలని ఆలయ ఈవో శోభ తెలిపారు.



### ఇంటింటికీ రానున్న బీఎల్‌వోలు..

## సిద్ధంగా ఉంచండి పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు

**– మండల తహశీల్దార్ మధు నాయక్**



గోరంట్ల జూన్ 7మనం న్యూస్ : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)–2026 కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మండలంలో బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాల పరిశీలన చేపట్టనున్నట్లు తహసీల్దార్ మధు నాయక్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఈఆర్ఓ) తెలిపారు. ఈ కార్యక్రమం జూన్ 15 నుంచి జూలై 14 వరకు కొనసాగనుంది. హౌస్ టు హౌస్ సర్వే సందర్భంగా ప్రతి అర్హులైన వ్యక్తికి ఎన్యుమరేషన్ ఫారం అందజేయబడుతుందని తెలిపారు. ఆయా ఫారాల్లో సంబంధిత ఓటరు పాస్‌పోర్ట్ సైజు ఫోటోను అతికించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

అందువల్ల మండలంలోని ప్రతి కుటుంబం తమ ఇంట్లో ఉన్న సభ్యులందరికీ సంబంధించిన పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. బీఎల్‌వోలు ఇంటికి వచ్చినప్పుడు అవసరమైన వివరాలు, ఫోటోలు అందజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఓటరు జాబితా ఖచ్చితత్వం, పారదర్శకతను మెరుగుపరిచే లక్ష్యంతో చేపడుతున్న ఈ ప్రత్యేక కార్యక్రమానికి మండల ప్రజలందరూ సహకరించాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.



## జిల్లా ఎంప్లాయిస్ వింగ్ అధ్యక్షులుగా శంకర్ నియామకం

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 07:** హిందూపురం పట్టణానికి చెందిన శంకర్ ప్రజా మానవ హక్కుల పి హెచ్ ఆర్ సి శ్రీ సత్యసాయి జిల్లా ఎంప్లాయిస్ వింగ్ అధ్యక్షులుగా హిందూపురం పట్టణానికి చెందిన శంకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అనంతపురం పట్టణంలో పి హెచ్ ఆర్ సి జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నాగేంద్ర, పద్మజ, పి హెచ్ ఆర్ సి లీగల్ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ – అనంతపురం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. తన వంతుగా ఎంప్లాయిస్ సమస్యల పరిష్కారం దిశగా ఎల్లవేళలా కృషి చేస్తానని శంకర్ అన్నారు.

## బీసీ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్న కూటమి ప్రభుత్వం

**– ఎం ఆదినారాయణ**



**శింగనమల జూన్ 7 మనం న్యూస్:** శింగనమలలో బీసీ బాలుర వసతి గృహానికి విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ మాట్లాడుతూ బీసీ వసతి గృహంలో గత ప్రభుత్వంలో టాయిలెట్స్ స్నానపు గదులు పాడైపోయిన వాటిని మరమ్మతులు చేశారు అలాగే విద్యార్థులు బట్టలు శుభ్రం చేసుకొనుటకు ధోబీఘాట్ ని నిర్మించారు అలాగే రాత్రి విశ్రాంతి సమయంలో బిసి విద్యార్థులకు ఎలాంటి కరెంట్ అంతరాయం కలగకుండా పవర్ ఇంవేటర్స్ ఏర్పాటు చేయడమైనది అలాగే విద్యార్థుల భద్రత కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమైనది. గతంలో ఎన్నడు లేని విధంగా విద్యార్థులకు ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ఏర్పాటు చేయడమైనది. విద్యార్థులకు అమలు చేయు భోజనం మెనూ కు అవసరమైన వంట సామాగ్రిని ప్రభుత్వం మంజూరు చేయడమైనది అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 104 బీసీ వసతిగృహాల్లో యస్ అర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లో ఏర్పాటు చేశారు అందులో శింగనమలలో మొట్టమొదటిగా ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే బీసీ వసతి గృహం లో విద్యార్థులు ఇప్పటివరకు 98% పదో తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగింది కావున అన్ని సౌకర్యాలతో మంచి వాతావరణంలో ఉన్నటువంటి శింగనమల బీసీ వసతి గృహంలో అత్యధికంగా బీసీ విద్యార్థులను చేర్పించి వారు ఉన్నత శిఖరాలకు ఎదగడానికి ప్రతి ఒక్కరం కృషి చేయాలన్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ సవిత్రమ్మ, శింగనమల నియోజకవర్గం శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ సింగనమల మండల కేంద్రంలో బీసీ వసతి గృహానికి అన్ని సౌకర్యాలు కల్పించి బీసీ విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని నిరూపిస్తూ బీసీలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## గోరంట్లలో గ్రామ పంచాయతీ కార్మికుల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**–హక్కుల సాధనకు సంఘటిత పోరాటమే మార్గం..కార్మిక సంక్షేమం కోసం నిరంతర ఉద్యమం కొనసాగిస్తాం**

**–గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఐటీయూ పోరాటం**

**గోరంట్ల, జూన్ 7మనం న్యూస్ :** గోరంట్లలోని అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో ఆదివారం గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెద్దబల్లి బాబా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిరంగి ప్రవీణ్ కుమార్, సీఐటీయూ మండల కన్వీనర్ కమల్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. కార్మికుల హక్కుల సాధన, సంక్షేమం కోసం సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్మికుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా చిన్న జయమ్మ, కార్యదర్శిగా కె. రాము, ఉపాధ్యక్షుడిగా అంజనప్ప, సహాయ కార్యదర్శులుగా డ్రైవర్ రామాంజి, పెద్ద జయమ్మ, లక్ష్మీదేవి ఎన్నికయ్యారు. అలాగే 20 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు.

## ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



**కళ్యాణదుర్గం టౌన్ జూన్ 07 మనం న్యూస్ :** మానవ సేవనే పరమోన్నత ధర్మంగా భావిస్తూ, విద్య, సేవా కార్యక్రమాలు, దాతృత్వంతో అనేక కుటుంబాలకు అండగా నిలుస్తున్న సేవామూర్తి బద్దే నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు. ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు విలువలు బోధిస్తూ, సమాజంలోని పేదలు, అనాథలు, నిరుపేద విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్న మీ సేవలు అభినందనీయం. ఆపదలో ఉన్నవారికి ఆసరాగా, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచిన మీలాంటి వ్యక్తులు సమాజానికి ఆదర్శప్రాయులు. మీరు చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, మరెందరికో ఆశాకిరణంగా మారాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నాం. తనకోసం కాదు సమాజం కోసం జీవించే వ్యక్తులే నిజమైన మహానుభావులు ఆ మహోన్నత వ్యక్తిత్వానికి ప్రతీకగా నిలిచిన బద్దే నాయక్ కి మరోసారి జన్మదిన శుభాకాంక్షలు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం, మరిన్ని విజయాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ హ్యాపీ బర్త్‌డే శ్రీ బద్దే నాయక్ సేవతో హృదయాలను గెలుచుకున్న సమాజ సేవకుడికి జన్మదిన శుభాకాంక్షలు.

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



మాట్లాడుతూ హనుమంతుడు భక్తి, ధైర్యం, సేవా తత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. యువత హనుమంతుని ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని ఆమె అన్నారు. హనుమాన్ జయంతి ఉత్సవాల నిర్వహణకు తన వంతు సహాయంగా మంత్రి సవితమ్మ రూ.2,00,116 చెక్కును నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొని భక్తి గీతాలు, జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు,మండల కన్వీనర్ దండు ఈశ్వర ప్రసాద్, ఇస్లాపురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి, గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, బిజెపి రామకృష్ణ,మాధవ నాయుడు, త్రివేంద్ర, వాసు, మహేష్, అంగడి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





## రైతుల కష్టార్జితాన్ని కాపాడిన పోలీసులు...

ఉంతకల్లు గ్రామం.బోయ వెలిగొండ నితిన్, వయస్సు 20 సంవత్సరాలు, తండ్రి దేవేంద్ర, కురువళ్లి గ్రామం.వాల్మీకి హరి, వయస్సు 19 సంవత్సరాలు, తండ్రి వాల్మీకి నింగప్ప, రాయాపురం గ్రామం, బళ్లారి తాలూకా & జిల్లా, కర్ణాటక రాష్ట్రం.ముద్దాయిల వద్ద నుండి దొంగిలించిన పత్తిని విక్రయించి పొందిన రూ.44 వేలు నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.నేరం చేయుటకు ఉపయోగించిన ఒక టాటా ఏస్ వాహనాన్ని కూడా స్వాధీనం,ఈ కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేసి నగదు మరియు నేరానికి ఉపయోగించిన వాహనాన్ని రికవరీ చేసిన బొమ్మనహాల్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.రైతు కష్టాన్ని నష్టపోకుండా వెంటనే స్పందించి రికవరీ చేసి రైతుకు అందించడంతో పోలీసులు విధి నిర్వహణలో సంతృప్తి సంతోషంగా ఉందన్నారు.ఈ నేపథ్యంలో రైతులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఖబర్దార్... వాస్తవాలు తెలుసుకుని మాట్లాడు

- చౌకబారు రాజకీయాలు మానుకో
- ఎమ్మెల్యే కాలవ పై విమర్శలు చేసే స్థాయి నీది కాదు
- నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గౌని పై ఆగ్రహం
- జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మల్లికార్జున

**రాయదుర్గం జూన్ 7 మనం న్యూస్ :** చౌకబారు రాజకీయాలు మానుకో ఖబర్దార్ గౌని ప్రతాప్ రెడ్డి అంటూ టీడీపీ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున మండిపడ్డారు. ఆదివారం పట్టణం లోని టీడీపీ కార్యాలయం లో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మెంబర్ వెంకటేసులు, మాజీ సర్పంచ్ వన్నూరుస్వామి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో త్రాగునీటి సమస్య ఉందంటూ గౌనిచేస్తున్నవ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు రాజకీయ ప్రయత్నమని తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మల్లికార్జున తీవ్రంగా ఖండించారు. త్రాగునీటి సమస్య చాలా కాలం క్రితమే పరి ష్కారమైందని, అయినప్పటికీ వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండా ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదువుతూ ప్రజల్లో చౌకబారు రాజకీయాలు చేయడం ప్రతాప్ రెడ్డికి అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు.ప్రజల సమస్యలపై అవగాహన లేకుండా ఆరోపణలు చేయడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. దమ్ము ధైర్యం ఉంటే వైసిపి హయాంలో జరిగిన అవినీతి, అక్రమాల గురించి మాట్లాడాలని ప్రతాప్ రెడ్డిని హెచ్చరించారు. మద్యం గురించి మీరు మాట్లాడుతున్నారు ఇదే రాయదుర్గంలో గత ఐదేళ్ల వైసీపీ హయాంలో విచ్చల విడిగా మద్యం ఏరులై పారిందని విమర్శించారు.వైసిపిహయాంలోనకిలీమద్యం అమ్మకాలు జోరుగా సాగాయని దీని గురించి మాట్లాడే



దమ్ముందా అంటూ ప్రతాప్ రెడ్డిని నిలదీశారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు నాయకత్వంలో రాయదుర్గం పట్టణం లో దాదాపు రూ.10 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేశారని, అదనంగా పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి కోసం మరో రూ.2.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నప్పటికీ, దానిని జీర్ణించుకోలేక పే టిఎమ్ ప్రతాప్ రెడ్డి నిరాధార విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు."ప్రతాప్ రెడ్డి... ముందుగా మొద్దు నిద్ర నుంచి బయటకు రా. ఆ తర్వాత వాస్తవ పరిస్థితులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న త్రాగునీటి సౌకర్యాలను స్వయంగా పరిశీలించు. నిజాలు తెలుసుకోకుండా అబద్ధాలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలు మానుకో" అని హెచ్చరించారు.అలాగే, "ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అల్టిమేటం ఇచ్చే స్థాయి నీకు ఉందా? ముందుగా నీ రాజకీయ స్థాయి ఏమిటో తెలుసుకుని మాట్లాడాలి. ప్రజల మద్దతుతో, ప్రజా సేవతో ఎదిగిన నాయకుడిపై వ్యక్తిగత కక్షతో విమర్శలు చేయడం మానుకోవాలి. రాజకీయంగా విఫలమై, ప్రజల్లో ఆదరణ కోల్పోయిన వారు చేసే చౌకబారు వ్యాఖ్యలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు" అని అన్నారు.మరోసారి "నీకు ఎవరు స్క్రిప్ట్ రాసిచ్చారో వారికి కూడా, ఆ స్క్రిప్ట్ చదువుతున్న నీకు కూడా ఒకటే చెబుతున్నాం... కబద్ధార్..! ఒళ్ళు దగ్గర పెట్టుకొని జాగ్రత్తగా ప్రవర్తించండి. రాయదుర్గం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తే ప్రజలే తగిన సమయంలో తగిన సమాధానం చెబుతారు" అని హెచ్చరించారు. రాయదుర్గం ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెంటనే స్పందిస్తూ పరిష్కారం చూపుతున్నారని,ప్రజాసేవలోనిరంతరం ముందుంటున్ననాయకులపైబురదజల్లే రాజకీయాలు మానుకోవాలనిహెచ్చరించారు.కార్యక్రమంలో వార్డు ఇంచార్జిలు నాగరాజు నాయక్, నాగరాజు, భలే శంకర్,ఎల్లప్ప, మల్లేష్, బిటిపి అంజి పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



**పెనుకొండ జూన్ 7 మనంన్యూస్ :** పెనుకొండ పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెనుకొండ వై జంక్షన్ కొత్తూరు ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర నుంచి హనుమాన్ శోభాయాత్ర మిట్ట ఆంజనేయ స్వామి సర్కిల్,వాటర్ ట్యాంక్ సర్కిల్ మరియు అంబేద్కర్ సర్కిల్,ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వరకు నిర్వహించారు.ఈకార్యక్రమంలోవిద్యార్థులచే ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ప్రముఖం వ్యక్తల ఉపన్యాసాలు కొనసాగడంజరిగింది.ఈశోభాయాత్రకు పెనుకొండ నియోజకవర్గంలోని గ్రామ ప్రజలు ఆర్థికంగా సహకరించడమే కాకుండా బియ్యం,బెల్లం, కందిపప్పు అన్న ప్రసాదానికి విరాళంగా ఇచ్చారు . భక్తులు అందించిన ముడి సరుకులతో ఈ కార్యక్రమంలో వచ్చిన దాదాపు 5వేల మంది భక్తులకు అన్న ప్రసాదము ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శివశక్తి ఛానల్ ఫౌండర్ కరుణాకర్ సుగ్గున ముఖ్యఅతిథిగా పాల్గొని, హిందూ ధర్మం హిందూ ధర్మాన్ని నేటి సమాజంలో ఎదుర్కొంటున్నసమస్యలు హనుమాన్ శోభాయాత్ర చేస్తే ఎటువంటి శుభ ఫలితాలు ఆ ఊరికి లభిస్తాయని, ఇతర మతాల ప్రభావంలోకి హిందువులు





ఎలా వెళ్తున్నారు అక్కడ జరుగుతున్న మోసాలు గురించి చక్కగా వివరించారు. సనాతన ధర్మం చాలా గొప్పది పురాతనమైనది దీనికంటూ ఆది అంతం లేదని స్పష్టంగా వివరించారు. హిందూ సనాతన ధర్మం చాలా గొప్పది మరియు పురాతనమైనదని మన నవీన యుగంలో ఉన్న సైన్స్ కు మూలాలు హిందూ ధర్మం లోనే ఉన్నాయని తెలియజేశారు.ఈర్యాలీలోభజన సంఘాలు హనుమాన్ విగ్రహం పురవీధుల్లో ఊరేగిస్తూ మహారాష్ట్ర నుంచి తెప్పించినమేలతాళాలుడీజేసౌండ్స్ఈ కార్యక్రమానికి చాలాఘనంగా ఆకర్షించడజరిగింది. ఈ కార్యక్రమంలోహనుమాన్శోభాయాత్ర కమిటీ సభ్యులు, నియోజకవర్గప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలు యోగా చేయడం రోజు దినచర్యగా అలవాటుచేసుకోవాలి

### ప్రజా సూపరిపాలన ప్రధాని నరేంద్రమోదీతోనే సాధ్యం



**తనకళ్ళు, జూన్ 07 మనంన్యూస్:** తనకల్లు మండల కేంద్రంలోని ఎస్ ఎం ఎన్ కల్యాణ మండపంలో ప్రధాని నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుపరిపాలన, ఎస్ఐఆర్ మరియు అంతర్జాతీయ యోగా దినోత్సవంపై సమావేశం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన, ఎస్ఐఆర్ కార్యక్రమం మరియు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అవగాహన సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశానికి బీజేపీ తనకల్లు మండల అధ్యక్షులు బాబురెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి హసనాపురం చంటి పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లోఅభివృద్ధిచెందిందని,పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు.అలాగే ఎస్ఐఆర్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ విజయాలను తెలియజేయాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలకు వివరించి, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి లు సురేంద్ర, జయ చంద్ర, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ జానకి రామ్, బాలాజీ, ఆంజనేయులు,శంకర్ రెడ్డి మరియు నాయకులు, కార్యకర్తలు మండల స్థాయి పదాధికారులు పాల్గొన్నారు.

